మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :51 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 17-07-2024 పేజీలు :4 వెల : 2రూ




నమస్తే హైదరాబాద్ : రూ. 2లక్షల రుణమాఫీకి సంబంధించి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది.. కొన్ని వివరణాత్మక అంశాలతో రుణమాఫీ చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించింది.. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించి.. నోడల్ అధికారి నేతృత్వంలో రూ. 2లక్షల రుణమాఫీ అర్హులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించింది. రేషన్ కార్డు ప్రమాణికంగా ముందుగా స్వల్పకాలిక రుణాలను మాఫీ చేస్తామని చెప్పింది.. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే.. రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ .. ఇటు బీజేపీ .. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి.. రుణమాఫీ మార్గదర్శకాలతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తే.. రేషన్ కార్డు ప్రామాణికతపై ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొడుతున్నాయని.. అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ. 2లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో ఈ వ్యాఖ్యలు చేశారు.

**ముందు లక్ష రుణ మాఫీ..** ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. జూలై 18న సాయంత్రంలోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి.. అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడిచింది.

## తీహార్ జైలులో కవితకు తీవ్ర అస్వస్థత



నమస్తే హైదరాబాద్ : న్యూ ఢిల్లీ/హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇవాళ మధ్యాహ్నం వరకూ కూడా ఆరోగ్యంగానే ఉన్న ఆమె ఒక్కసారిగా అనారోగ్యంగా ఉన్నట్లు తీహార్ జైలు సిబ్బంది.. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన జైలు నుంచి ఆస్పత్రికి తరలించారు అధికారులు. ప్రస్తుతం దీన్ దయాల్ ఆస్పత్రిలో కవితకు చికిత్స అందిస్తున్నారు. అయితే కవితకు ఏమైంది..? ఏ విషయంలో ఆస్పత్రికి తీసుకెళ్లారనే దానిపై ఇంతవరకూ క్లారిటీ రాలేదు. మరో గంటలో ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో పాటు ఆస్పత్రి సూపరిడెంట్.. వైద్య బృందం కలిసి మీడియాతో మాట్లాడే ఛాన్స్ ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.

**ఆందోళన..!**

ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీలోని బీఆర్ఎస్ నేతలను ఆస్పత్రికి పంపి.. ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అగ్రనేతలు కోరారు. దీంతో గులాబీ నేతలు దీన్ దయాల్ ఆస్పత్రికి వెళ్తున్నారు. ఇవాళ రాత్రికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులు ఢిల్లీకి వెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిసింది. హెల్త్ బులెటిన్‌ను బట్టి ఢిల్లీకి వెళ్లాలా..? వద్దా..? అనేది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. మరోవైపు.. టీవీలు, సోషల్ మీడియాలో వార్తలు చూసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు, అభిమానులు కంగారుపడుతున్నారు. కవిత ఆరోగ్యంగా ఉండాలని కార్యకర్తలు దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఇక సోషల్ మీడియా వేదికగా అయితే.. 'గెట్ వెల్ సూన్ అక్కా..' అంటూ పెద్ద ఎత్తున కామెంట్స్ చేస్తున్నారు.

## కేసీఆర్ పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీం.




నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఎదుట ఇరుపక్షాల వాదనలు వినిపించారు. పిటిషనర్ తరుపు ముకుల్ రోహత్గి, తెలంగాణ ప్రభుత్వం తరపున సిద్ధార్థ లూథ్రా, కమిషన్ తరపున గోపాల్‌శంకర్ నారాయణన్ తమ తమ వాదనలు వినిపించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో వేసిన కమిషన్ అని ముకుల్ రోహత్గీ ధర్మాసనానికి తెలిపారు. రాష్ట్రాల్లో ప్రభుత్వం మారిన ప్రతిసారి మాజీ సీఎంలపై కేసులు నమోదు చేయడం ఇటీవల కాలంలో పరిపాటిగా మారిందన్నారు.

2లో

## వారికి కూడా ఆరోగ్యశ్రీ సేవలు..

నమస్తే హైదరాబాద్ : ఆరోగ్యశ్రీ పథకంపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దని సూచించారు. తెలంగాణలో అర్హులైన అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన కలెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉంది.. ఇందుకు సంబంధించి అధ్యయనం చేసి కొత్త జీవో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు



పారితోషికం ఎక్కువ అందించి.. ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్?కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉ

2లో

## బీఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత లేదు




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: బీఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి సబితారెడ్డికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చామని.. ఆమెకు గౌరవం ఇవ్వకపోతే అడగాలని.. మర్యాద లోపం ఉంటే తప్పు పట్టాలని అన్నారు. మల్కాజ్‌గిరి

2లో

## స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్..



2లో

## కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే..

నమస్తే హైదరాబాద్ : ప్రభుత్వాలకు కళ్లు, చెవులు కలెక్టర్లేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 24, 2023న కలెక్టర్లతో మొదటిసారి సమావేశం నిర్వహించాం. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే పారదర్శకంగా కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే.. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చినవారు ఉన్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే మీరు ప్రజలకు సరైన సేవలు అందించగలుగుతారు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ

2లో

# కేసీఆర్ పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీం.

విద్యుత్ విచారణ కమిషన్ నియామకంలో ప్రభుత్వం పరిధిని అతిక్రమించిందన్నారు. ట్రిబ్యునల్స్ ఉండగా, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై ఎలా న్యాయ విచారణ చేస్తారన్నారు. కొత్త రాష్ట్రం, విద్యుత్ సంక్షోభం నేపథ్యంలో విద్యుత్ కొనుగోలు చేసినట్లు చెప్పారు. మార్కెట్ రేట్ కంటే తక్కువగా తాము యూనిట్ 3.90 రూపాయలకే కొనుగోలు చేశామన్నారు. ఇది కక్ష సాధింపు చర్య అని విచారణకు ముందే కమిషన్ ఛైర్మన్ నరిసింహా రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి దోషిగా తేల్చారాని వాదించారు. ఈఆర్సీ ఉండగా.. మళ్లీ విచారణ కమిషన్ అవసరం లేదన్నారు. ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన లుథ్రా.. ప్రెస్ మీట్‌లో కేవలం ఎంక్వైరీ స్టేటస్ మాత్రమే చెప్పారని వెల్లడించారు. దేశవ్యాప్తంగా పవర్ ప్రాజెక్టులు అన్ని సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మిస్తుంటే.. భద్రాద్రి సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించారన్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు వ్యయం భారీగా పెరిగిందన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ కమిషన్ ఛైర్మన్ ప్రెస్‌మీట్ ఎలా పెడతారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు. కమిషన్ ఛైర్మన్ ప్రెస్‌మీట్ పెట్టడాన్నని సీజేఐ తప్పుబట్టారు. కమిషన్ తన అభిప్రాయాలను ఎలా వ్యక్తం చేస్తారని ప్రశ్నించారు. కమిషన్ ఛైర్మన్ న్యాయం చెప్పటమే కాకుండా నిస్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. కమిషన్ నుంచి నరసింహా రెడ్డిని తప్పించి కొత్త ఛైర్మన్‌ను నియమించాలన్నారు. లంచ్ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కమిషన్ కొత్త ఛైర్మన్ ఎవరో చెప్పాలని ఆదేశించారు.

# వారికి కూడా ఆరోగ్యశ్రీ సేవలు..

ఒడేలా చూడాలన్నారు. అటవీ సంపద పెంచడంపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి ఓపెన్ ఏరియా అటవీ భూములను గుర్తించాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఆ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఎన్టీఆర్ హయాంలో అమలు చేసిన చెట్టు పట్టా విధానాన్ని పరిశీలించండని తెలిపారు. పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత గిరిజనులకు అప్పగించేలా చూడాలన్నారు. అది గిరిజనులకు ఆదాయ వనరుగా మారడంతో పాటు కోతుల బెడద తగ్గే అవకాశం ఉంటుందన్నారు. పూర్తి పర్యవేక్షణ బాధ్యత అటవీశాఖకు ఉండేలా చూడాలని ఆదేశించారు. కెనాల్స్, చెరువుగట్ల వెంట తాటి, ఈత మొక్కలు నాటేలా చూడాలని చెప్పారు. వన మహోత్సవంలో ఉపయోగకరమైన మొక్కలు మాత్రమే నాటేలా చూడాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వికారాబాద్ అడవుల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి పూర్తి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. పోడు భూముల్లో పండ్ల తోటలు పెంచుకునేందుకు ప్రోత్సాహం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని ఉన్నతాధికారులను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

# కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే..

నిర్ణయాలు ఉండాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి. కేవలం ఏసీ గదులకే పరిమితమైతే మీకు కూడా ఎలాంటి సంతృప్తి ఉండదు. మీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే.. ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85 వేలు ఖర్చు పెడుతోంది. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకం. విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలి. అన్నారు. సచివాలయంలో కలెక్టర్లు, ఎస్పీల సదస్సు నిర్వహించగా.. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, హెల్త్, సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, ఎడ్యుకేషన్, లా అండ్ ఆర్డర్, భద్రతా సంబంధిత సమస్యలు, యాంటి డ్రగ్ క్యాంపెయిన్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పారదర్శకంగా కలెక్టర్ల బదిలీలు నిర్వహించామని చెప్పారు. ఒక శంకరన్, ఒక శ్రీధరన్ లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు.

# స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్..

ఓ వైపు ఫిరాయింపులు.. మరోవైపు ప్రొటోకాల్ రగడ.. ఈ రెండు విషయాలపై బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పై మండిపడుతోంది.. ఈ క్రమంలోనే.. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఫిర్యాదు చేసింది.. పిటిషన్ల మీద నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌కే ఉందని.. వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ స్పీకర్‌ని కోరారు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 3 నెలల్లో చర్యలు తీసుకోవాలని కోర్టులు చెప్తున్నాయి. అలా జరగని పక్షంలో కోర్టులు జోక్యం చేసుకుంటాయి. అంతవరకూ తెచ్చుకోవద్దంటూ స్పీకర్‌కి విన్నవించుకున్నట్లు కేటీఆర్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చే వరకు స్పీకర్ తెచ్చుకోవద్దంటూ సూచించారు. తమ ఎమ్మెల్యేలను తీసుకుని కాంగ్రెస్ మురిసిపోతోందని.. కాంగ్రెస్ ఎంపీలు వెళ్లిపోతే ఆ పార్టీని ఎవరు కాపాడుతారు? అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. పార్టీ మారిన వాళ్లను రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ అన్నారు.. ఇప్పుడు మా పార్టీ నుంచి వచ్చిన వాళ్లను ఏ రాయితో కొట్టాలంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ కమిషన్ ఛైర్మన్ తీరుపైనా కేటీఆర్ విమర్శలు చేశారు. కరెంట్‌పై కమిషన్ వేసి కాంగ్రెస్ తన గొయ్యి తానే తవ్వుకుంటోందని.. విచారణ కోసం ఏర్పాటైన కమిషన్ ముందే తీర్పు చెప్తే ఎలా ? నరసింహారెడ్డి పక్షపాతంగా వ్యవహరించినందుకే సుప్రీంకోర్టు చివాట్లు పెట్టిందంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

ఇదిలాఉంటే.. ప్రోటోకాల్ ఉల్లంఘనపై కూడా బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను పక్కనబెట్టి ఓడిపోయిన నేతలతో కార్యక్రమాలు చేయిస్తున్నారంటూ స్పీకర్‌కి విన్నవించారు. ఇన్‌ఛార్జ్‌లతో కార్యక్రమం చేయించే ప్రోటోకాల్ ఎక్కడుందంటూ ప్రశ్నిస్తున్నారు. అధికారులు సైతం తమ పార్టీ ఎమ్మెల్యేలను పట్టించుకోవడం లేదంటున్న బీఆర్ఎస్..ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతోందన్నారు. తమ హక్కులను కాపాడాలంటూ స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌లతో కార్యక్రమం చేయించే ప్రోటోకాల్ ఎక్కడుంది? అధికారులు సైతం తమ పార్టీ ఎమ్మెల్యేలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు.

# బీఆర్ఎస్ నేతలకు ప్రొటోకాల్‌పై మాట్లాడే అర్హత లేదు

ఈటల కార్యక్రమానికి వెళ్లకుండా ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమానికి ఈటల తెరలేపారని చెప్పారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డి ఈరోజు(మంగళవారం) మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రొటోకాల్ లేకుండా కొందరు బతహకలేకపోతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టెన్షన్ లేకుండా పని చేస్తున్నామని సెక్రటేరియట్ ఉద్యోగులు చెబుతున్నారని అన్నారు. పదేళ్లలో రేషన్ కార్డే దిక్కు లేదని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చానని కాలర్ ఎగరేసి చెప్పగలరా? అని ప్రశ్నించారు."కాంగ్రెస్ వచ్చాకే రేషన్ కార్డులు ఇస్తున్నాం. పార్టీలు మారడం కామన్. ఇది సీరియస్ మ్యాటర్ కాదు. పాలిటిక్స్‌లో రాజకీయ పార్టీలు అత్తగారిల్లు, తల్లి గారిల్లు లాగా అయిపోయాయి. ఎమ్మెల్యేలు పార్టీ మారడాన్ని ప్రజలు కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. పార్టీ మార్పుపై మాట్లాడడం అవసరమే లేదు. కాంగ్రెస్ చరిత్రతో పోలిస్తే కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ వయస్సు, అనుభవం చాల చిన్నది. పదేళ్ల అనుభవంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ అ,ఆ లు కూడా నేర్చుకోలేకపోయారు. ప్రతిపక్షాలను గౌరవించేది కాంగ్రెస్ ప్రభుత్వమే. హరీష్‌రావు, కేటీఆర్‌లకు మతిమరుపు వచ్చినట్టుంది. వారు హాస్పిటల్‌కు వెళ్లి చెక్ చేయించుకోవాలి. నా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మాట్లాడితే కేటీఆర్, హరీష్ రావులను పిచ్చోళ్లుగా అర్థం చేసుకుంటారు. రేవంత్ ఎంపీగా ఉన్నప్పుడు ఎప్పుడైనా ప్రోటోకాల్ పాటించారా? రేవంత్ విషయంలో ప్రోటోకాల్ పాటించని బీఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత లేదు. కోమటిరెడ్డి, సంపత్ ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు కుట్ర చేసి అసెంబ్లీకి రానివ్వకుండా చేసినప్పుడు ప్రోటోకాల్ గుర్తుకురాలేదా? వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవాలని ఆ పార్టీ నేతలే మొక్కుకున్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఓడిపోయిన ఎమ్మెల్యేతో హరీష్ రావు కొబ్బరికాయ కొట్టించాడు. సీఎం, మంత్రులను రోజూ చాలామందిని కలుస్తున్నారు" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలోని బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో మాడిపల్లి నరసయ్య ,మాడిపల్లి అంజయ్య ,జటాంగి పరుశరాములు , మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కొనియాడారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా పాలకుర్తి అభివృద్ధి కోసమే పనిచేస్తానని తెలిపారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూరాని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం మంచి పాలన అందిస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలోని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, సింగరాజుపల్లి గ్రామం పార్టీ అధ్యక్షుడు పెద్ద మల్లారెడ్డి, నల్ల యాదగిరి ,చింత శ్రీనివాస్ , ఆటికం నరసయ్య ,మల్లయ్య

# పరిశ్రమల స్థాపనతోనే ఉద్యోగ అవకాశాలు,నియోజక అభివృద్ధి సాధ్యం.

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు






నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 16:గ్రామాలల్లో నూతన పరిశ్రమల స్థాపనతోనే ఉద్యోగ అవకాశాలు అభివృద్ధి సాధ్యపడుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగుపల్లి శివారులో గల సుమారు 120 ఎకరాల ప్రభుత్వ భూమిని ,పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమి పక్కనే నీటి సదుపాయం కోసం రుద్రమ చెరువు ఉండడం, పక్కనే జాతీయ రహదారి కూడా ఆనుకోని ఉండడం నూతన పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు లభిస్తుందని అన్నారు. దీనితో ఈ ప్రాంతం అనుగుణంగా ఉంటున్నట్లు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వివరించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రితో మాట్లాడి, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగులకు మంచి అవకాశం లభించనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి లో డిగ్రీ కాలేజ్, తిరుమలగిరిలో జూనియర్ కాలేజీ, మోత్కూరులో బస్సు డిపో, డిగ్రీ కాలేజీలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. రుద్రమ చెరువు రిజర్వాయర్ కోసం జిల్లా మంత్రి ఉత్త కుమార్ రెడ్డితో మాట్లాడినట్లు పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు ఐకమత్యంతో పనిచేసే అధిక స్థానాలు గెలుపొందించుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కంఠమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, డిసిసిబి, డి సి ఎం ఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, నల్లు రామచంద్రారెడ్డి, దాయం ఝాన్సీరాజిరెడ్డి, పెద్ద బోయిన అజయ్, కొండారాజు, వీరబోయిన రాములు యాదవ్, చింతకుంట్ల వెంకన్న, తప్పట్ల శంకర్, శోభన్ బాబు, బొల్లం సైదులు, భాష బోయిన వెంకన్న ,మల్లేష్ నేత, స్వర్ణం మల్లయ్య, మధు నాయక్, బొంకూరి నాగయ్య ,బొంకూర్ రంజిత్ తదితర నాయకులు పాల్గొన్నారు...

# ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుచిత్ర

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 16:తుంగతుర్తి మండల పరిధిలోని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం నేరేడు, మామిడి, సపోటా, ఆయిల్ పామ్ తోటలను ఫల పరిశోధన స్థానం సంగారెడ్డి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుచిత్ర సందర్శించడం జరిగింది. కొంకన్ బహడోలి అనే నేరేడు రకంలో పండ్ల దిగుబడిని పెంచడానికి తీసుకోవలసిన ప్రూనింగ్ చర్యలు, రింగింగ్ టెక్నిక్ విధానం, సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం వివరించడం జరిగింది. రింగింగ్ పద్ధతిని పూత రావడానికి మూడు నెలలు ముందుగా సెప్టెంబర్ నెలలో మూడవ కొమ్మపైన రింగింగ్ పద్ధతిని ఆచరించాలని చెప్పారు. రింగింగ్ చేసిన 15 రోజుల వరకు నత్రజని ఎరువులను వేయరాదు. ప్రతి చెట్టుకి గాలి, వెలుతురు సమానంగా అందేలా గొడుగు కొమ్మను, బాగా అల్లుకుపోయిన కొమ్మలను జులై నెలలో ప్రూనింగ్ చేసుకోవాలి. పూత బాగా రావడానికి రింగింగ్ పద్ధతి తో పాటు లైట్ ప్రూనింగ్ చేసుకోవాలి. నిటారుగా పెరిగే నీటి కొమ్మలను తొలగించాలి చెట్టుకి 50 కిలోల పశువుల ఎరువు వేయాలి. మామిడిలో అధిక పూత రావడానికి ఆగస్టు నెలలో




టిప్ ప్రూనింగ్ చేసుకోవాలి. లేత ఆకులు వస్తున్న దశలో సూక్ష్మ పోషకాలు మిశ్రమాన్ని ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పూత పిందె సమయంలో పొటాష్ ఎరువులు వాడుకోవాలి.ఆయిల్ పాములో సమతుల ఎరువుల యాజమాన్యాన్ని ఆచరించాలి. కొమ్ము పురుగు నివారణకు బకెట్ ట్రాప్స్ ఎకరానికి రెండు చొప్పున ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి నెల రోజులకు ఒకసారి లామ్డా సైహలోత్రిన్ 1 ఎం.ఎల్ మరియు భావిస్టిన్ ఒక గ్రా లీటర్ నీటి కలిపి ఆయిల్ ఫామ్ మొవ్వ బాగా తడిచేలాగా పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి స్రవంతి, సూర్యాపేట సాంకేతిక ఉద్యాన అధికారి కే జగన్, రైతులు రామ్మూర్తి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం గా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్): మన ఊరు మన పల్లె బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదర్శల మేరకు దేవురుప్పల మండలం కొలుకొండ గ్రామంలో అధికారులతో కలిసి పర్యటించి ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించి పిల్లలకు అన్ని విధాలా సౌకర్యాలు అందేలా చూడాలని కోరారు, అదేవిదంగా శిథలవస్థలో రోడ్లను సేడ్ కాలువలను అధికారులతో పరిశీలించి గ్రామంలో ఉన్న పలు సమస్యలపై అరా తీశారునియోజకవర్గంలోని పలు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని కొలుకొండ గ్రామంలో అధికారులు, నాయకులతో, కలిసి గ్రామస్తులను సమస్యలు అడిగితెలుసుకున్నారు.గ్రామానికి చెందిన స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలపడంతో స్థానిక అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారుఏ సమస్యలైనా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధింత శాకాల అధికారులు, స్థానికులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల పార్టీ ముఖ్యనాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# రాంబోజి గూడెం గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు ఇటీవల ఒక కొత్త ఒరవడి కీ శ్రీకారం చుట్టారు అందుకు . దేవరుప్పుల మండలంలోనీ రాంబోజి గూడెం గ్రామంలో అంగన్వాడీ టీచర్స్ ఈ కమల. కే ఉమారాణి .జై మానస ఎం అపర్ణ . అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సంఖ్య పెంచడం లక్ష్యంగా అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో మంగళవారం నుంచి వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్ట నన్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల పైబడిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలన్నారు. ఐదు సంవత్సరాలు దాటిన విద్యార్థులను సమీప ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఈనెల 15 నుండి 20 తారీకు వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ ప్రజలు ,తదితరులు ,పాల్గొన్నారు

# నిరుపేదలకు నివాస స్థలాలు కేటాయించి గృహాలు నిర్మించి ఇవ్వాలి

## నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి




నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి ధర్మసాగర్ : నిలువ నీడలేని నిరుపేదలకు నివాస స్థలాలు కేటాయించి గృహాలు నిర్మించి ఇవ్వాలని అనుమకొండ జిల్లా ధర్మసాగర్ తాసిల్దార్ సదానందం కు మంగళవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి వచ్చేసి మాట్లాడుతూ స్వరాజ్యం సిద్ధించి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ గూడు కూడు కూలి దొరకక పేద ప్రజలు కష్టజీవులు అనేక అష్ట కష్టాలు పడుతున్నారని నిలువ నీడలేని సెంటుగుంటలేని నిరుపేద దళితులందరికీ నివాస స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా పాలన పేరుతో ప్రజా అవసరాలకు సంబంధించి తరాకాస్తులు అందజేసినటువంటి వాటిని వెంటనే వెల్లడించి ప్రజల యొక్క అవసరాలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు నివాస స్థలాలతోపాటు ప్రతి నిరుపేదకు సాగు భూమి ఎకరం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు 77 సంవత్సరాల స్వరాజ్యం పేదలను మరింత కడుపేదలుగా ధనికులను మరింత ధనికులుగా మార్చిన చరిత్ర పాలకవర్గానిది అనే ధ్వజమెత్తినారు కూడు గూడు కల్పించడంతోపాటు ప్రతి చేతికి పని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ అనంతరం మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ పెద్ద పెండ్యాల లో ధర్మసాగర్ లో రాంపూర్ లో అనేక సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారందరికీ పట్టాలు ఇచ్చి గృహాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తాసిల్దార్ సదానందం మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద స్థలాలు అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన హక్కుల పోరాట సమితి నాయకులు శంకర్ భారత జాతీయ మహిళా సమాఖ్య హనుమకొండ జిల్లా కార్యదర్శి రాస మల్ల దీన సీనియర్ నాయకులు బట్టు మల్లయ్య ధర్మసాగర్ మండల సిపిఐ కార్యదర్శి కొట్టే వెంకటేష్ పెండ్యాల భూ పోరాట నాయకులు రాజారపు రత్నం దాసు గోకల రాజయ్య మద్రిపల్లి అంకుష్ చిలుక బాబు డి హెచ్ పి ఎస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ హొరహదారి హొఅను ఫర్నిచర్ షో రూమ్ వద్ద హొవరద నీటి కాల్వ నిర్మాణం పనులను ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ హొమాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన హొకాల్వ హొనిర్మాణం పనులు పూర్తి చేయాలని,వర్షాకాలాన్ని హొదృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతం చేయాలని, ఎక్కడ రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, హొ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్,లక్ష్మీనారాయణ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర మహిందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ముదిరాజ్ సంఘం



హైదరాబాద్ జూలై 16 (నమస్తే హైదరాబాద్) హైదరాబాద్ జిల్లా, రామంతపూర్ లోని ముదిరాజ్ సంఘం భవన ప్రాంగణంలో జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షులు బుర్ర మహిందర్ పుట్టినరోజు పురస్కరించుకొని, ముదిరాజ్ సంఘం సభ్యులు మరియు జ్యోతిరావు పూలే సంఘం సభ్యులు మహిందర్ తో కేక కట్ చేపించి, శాలువా కప్పి, పూల గుచ్చాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు శంకరయ్య, పి మురళి, శ్రీశైలం, రాజ్పాల్, శంకర సురేష్, జ్యోతిరావు పూలే సంఘం సభ్యులు సత్తయ్య, దుర్గ, లక్ష్మణ్, సురేష్ పూనం, మల్లేష్, తులసి బీ బీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై సైబరాబాద్ పోలీసులకు అవగాహన సదస్సు

- **డ్రగ్స్ రహిత సమాజం పై సైబరాబాద్ పోలీసులకు అవగాహన సదస్సు**
- **యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : డీసీపీ సృజన**



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ (%ఔడ జూఔ%) డీసీపీ సృజన కర్ణం అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హల్లో బుధవారం మాదకద్రవ్య వినియోగంపై సైబరాబాద్ పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సృజన మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామన్నారు. డ్రగ్స్కు సంబంధించిన ఫిర్యాదుల కోసం 87126 71111 కి కాల్ చేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.అమృత ఫౌండేషన్ %చీ+ూ% డైరెక్టర్, పరిశోధక సైకాలజిస్ట్ దేవికా రాణి కూడా ఈ సమస్యను ఉటంకిస్తూ, "యువతులు మత్తుపదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మాదకద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్తులను అంధకారంగా మారుస్తుంది, వారు ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ఉమెన్ %ు% చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, అమృత ఫౌండేషన్ ఎన్జిఓ డైరెక్టర్, పరిశోధక సైకాలజిస్ట్ దేవికా రాణి, %ఔడ జూఔ% ఏసీపీ ప్రసన్న కుమార్, ఇన్ స్పెక్టర్ సునీత, %ూఞఖ% ఇన్ స్పెక్టర్ జేమ్స్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మురళి ఎన్నిక



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి తిరుమలగిరి మండలం హెూటల్ యజయమానుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం నాడు సభ్యులు ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా చింతకింది మురళి ఉపాధ్యక్షులుగా మున్నూరు సోమేశ్, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా భాస్కర్ కోశాధికారిగా ఉయ్యాల వీరభద్రం, గౌరవ అధ్యక్షులుగా రాజాపుత్ కాలియా, సభ్యులుగా సంపత్ రెడ్డి , దుస్సా ఆంజనేయులు, బానోత్ అనిల్ , ఈదుల ఉప్పలయ్య తదితరులు ఎన్నికైనారు

# ఎర్రగడ్డ సెక్టార్ పరిధిలో బడి బాట కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): బాలానగర్ మండలం, కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్, ఎర్రగడ్డ సెక్టార్ పరిధిలోని ఇందిరా గాంధీ పురం మరియు బల్కంపేట్ అంగన్ వాడి కేంద్రాల పరిధిలో మంగళవారం నాడు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 3 సంవత్సరాలు నిండిన పిల్లలందరి పేర్లు అంగన్ వాడి కేంద్రాలలో నమోదు చేయాలని అంతేగాక కచ్చితంగా అంగన్ వాడికి పంపించాలని పేర్కొనడం జరిగింది. పిల్లలకి మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని అందించడంతో పాటు, ప్రి స్కూల్ సిలబస్ కూడా బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరా గాంధీ పురం మరియు బల్కంపేట్ అంగన్ వాడి టీచర్స్, పిల్లలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల శుభ్రతపై అధికారులు మరింత శ్రద్ధ వహించాలి : జెడ్ సి ఉపేందర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : రహదారులను శుభ్రం చేసే విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత శ్రద్ధగా పని చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి సూచించారు. వ్యర్థాలను వెను వెంటనే తొలగించాలని అందులో ఎటువంటి నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేసారు. అలాగే బస్తీ దావకన్ మరియు అన్నపూర్ణ సెంటర్లు కూడ పరిశీలించారు,ఇంకా కొత్తగా శేరిలింగంపల్లి జోన్ పరిధిలో అన్నపూర్ణ సెంటర్లు కూడా ఏర్పాటు చేయాలి అని ఆదేశించారు.బయో డైవర్సిటీ, కొత్తగూడ కూడళ్లు, రాడిసన్ హెూటల్ రోడ్, మస్జీద్ బండ, కొండాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి ప్రాంతాలలో జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి బుధవారం పర్యటించి పారిశుద్ధ్య పనులతో పాటు రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ కూడళ్ల నిర్వహణను మరింతగా మెరుగు పరచాలని, రహదారుల పక్కన ఇసుక మట్టి పేరుకొనకుండా ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సూచించారు. సర్కిల్‌లో డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు పర్యవేక్షక అధికారులు రోజువారీ పారిశుద్ధ్య పనులను పరిశీలించాలని, ఎటువంటి లోటు ఉన్నా తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జడ్‌సీ వెంట %ణఽ ఎఱతీఎశ్రీవ 20-ాఎశీష్ట్ర ణతీ ఛీఖ్రవంష్ట్ర% ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పసునూరి ఎల్లమ్మకి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన పసునూరి సంపత్ సుధాకర్ వారి తల్లి పసునూరి ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. విషయం తెలుసుకున్న. బిఆర్ఎస్ పార్టీ నాయకులు . మృతి చెందిన పసునూరి ఎల్లమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన . బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ , మాజీ ఉపసర్పంచ్ కాశ బోయిన నాగేష్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు బాష్పాక రాములు, మాజీ వార్డు సభ్యులు మైనాల బకాజి, రపిల్ రెడ్డి, మునగాల కరుణ లక్ష్మీనారాయణ, మహేష్, బాష్పాక కుమార్, జేరుపోతుల సాయిలు, పెద్ది రవీందర్ గౌడ్, కాశ బోయిన మల్లేష్, రవీందర్, కిష్టయ్య, బాష్పాక ఉప్పలయ్య, అంజయ్య, సోమయ్య, ప్రభాకర్ ,బిక్షపతి, వెంకన్న, రవి ,మహేష్, శ్రీను, వెంకటయ్య, రవి ,ఐలయ్య, మహేష్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు

# ముంపు ప్రదేశాలను పరిశీలించిన కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే



నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి)వరంగల్ నగరంలో గత రాత్రి కురిసిన భారీ వర్షం దృష్ట్యా, మరో రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశా లున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే గో గ్రేటర్ వరంగల్లోని అన్ని విభాగాల వింగ్ అధికారులతో కలసి క్షేత్రస్థాయి వరంగల్, హనుమకొండ నగర ప్రాంతాల్లోని జూ పార్క్, ప్రసిడెన్సీ స్కూల్, నయింనగర్ నాల, అజారా హాస్పిటల్, బట్టలబజారు, బాలానగర శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, పాత బీటుబజారు, హంటర్రోడ్, బట్టలబజారు వేంకటేశ్వరస్వామి ఆలయం పోతనరోడ్ తదితర ప్రాంతాలను నాలాలు, డ్రైన్స్, ముంపు కాలనీలు, ప్రధాన రహదారులు, కూడళ్లలో పరిశీలించి వరద నీరు నిల్వ ఉండకుండా సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వింగ్ అధికారులను ఆదేశించారు.

# భాజపా మండల నూతన కార్యవర్గం ఎన్నిక

–పాలకుర్తి మండల,మోర్చాల నూతన కార్యవర్గం ఎన్నిక



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):పాలకుర్తి బిజెపి మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దశమంత్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన మండల కమిటీతో పాటు పార్టీ మోర్చా ల అధ్యక్షులు, మండల నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శులుగా పాలకుర్తికి చెందిన పెనుగొండ సోమేశ్వర్, మారం రవి కుమార్ (బమ్మెర) వెల్పుల దేవరాజు, ఉపాధ్యక్షులుగా బోనగిరి శ్రీను (కొండాపురం) కమ్మగాని నాగేష్, కాసోజు సమ్మయ్య చారి (ఈరవెన్ను) నూనవత్ శంకర్ (దుబ్బతండ ) ఈర్ల రాజు (తిరుమలగిరి) కార్యదర్శులుగా పిట్టల సైదులు (వల్మిడి) గుగ్గిల్ల ముక్కదం, గుగుళ్ళ సురేష్, వినయ్, కార్యవర్గ సభ్యులుగా చల్లా వినయ్ (తొర్రూరు ) రాజు నాయక్ (ముత్తారం) అనగండ్ల వెంకన్న (శాతపురం)ఓబిసి మోర్చ అధ్యక్షుడిగా మామిండ్ల వెంకన్న (దర్దపల్లి)ఎస్టీ మోర్చ అధ్యక్షుడిగా లకావత్ రవి, (బమ్మెర పెద్ద తండ) మహిళ మోర్చ అధ్యక్షురాలు గా లకావత్ సుజాత (మేకల తండ) కిసాన్ మోర్చ అధ్యక్షుడిగా కుదురు మహేందర్ (వావిలాల) మైనార్టీ మోర్చ అధ్యక్షుడిగా ఎండి నజీర్ (దర్దెపల్లి) దళిత మోర్చ అధ్యక్షుడిగా కొడిశాల యాదగిరి (ఈరవెన్ను) యువ మోర్చ అధ్యక్షుడిగా గొనె అమరెందర్, సోషల్ మీడియా కన్వీనర్ గా ప్రవీణ్ లను ఎన్నుకోవడం జరిగిందని వారికి నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దుంపల సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రాంమ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, చౌడ రమేష్, శివ రాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, సీనియర్ నాయకులు కమ్మగాని శ్రీకాంత్ సహాయ సహకారాలతో పాలకుర్తి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్ పాల్గొన్నారు.నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ద్విచక్ర వాహన దొంగలను అరెస్టు చేసిన మడికొండ పోలీసులు



నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి):వరంగల్ కమిషన్ రేట్ పరిధిలోని కాజిపేట్ మండలం మడికొండ పోలీస్ స్టేషన్లో ఈ అరెస్టుకు సంబంధించి కాజీపేట్ ఏసీపీ పి తిరుమల్ వివరాలను వెల్లడిస్తూ ప్రధాని నిందితుడైనా సంపంగి రమేష్ డ్రైవర్ పనిచేస్తూ వచ్చిన ఆదాయంతో జల్సాలు చేసేవాడు, జల్సా లకు తన ఆదాయం సరిపోకపోవడంతో నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం నిందితుడు ద్వి చక్ర వాహనాలు చోరి సిద్ధపడ్డాడు. ఇందులో భాగంగా నిందితుడు గతంలో జగిత్యాల, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పలు మార్లు ద్విచక్ర వాహన చోరి లకు పాల్పడటంతో పోలీస్ అరెస్టు చేసి పలుమార్లు జైలుకు తరలించారు. నిందితుడు జైలు నుండి విడుదల అయిన తనలో మార్పు రాకపోగా, మరోమారు చోరీలకు సిద్ధపడి హైదరాబాద్ లో పోలీస్ స్టేషన్ల తో పాటు మడికొండ, ధర్మసాగర్, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ద్విదక వాహన చోరి లకు పాల్పడ్డాడు. చోరి వాహనాలను నిందితుడు రమేష్ మరో నిందితుడు రాజేష్ విక్రయించేవాడు ఈ చోరీలపై అప్రమత్తమైన మడికొండ పోలీసులు దర్యాప్తు చెపట్టారు. పోలీసుల వద్ద వున్న పరిజ్ఞానంతో నిందితుడి గుర్తించిన పోలీసులు మడికొండ సెంటర్ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా నిండితుడు రమేష్ వాహనము పై వస్తుండగా పోలీసులు అనుమానంతో వాహనం ఆపి తనిఖీ చేయగా ఎలాంటి వాహనంకు సంబందించి కాగితాలు లేకపోవడం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాలను అంగీకరించడంతో పాటు నిందితుడు ఇచ్చిన సమాచారంతో మరో నిందితుడు రాకేష్ ను అదుపులోకి తీసుకోని అతని ఇంటి నుండి తొమ్మిది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నాడు.

నిందితులు:

1. సంపంగి రమేష్ గ్రామం ముదిమడుగు, జెన్నారం మండలం, మంచిర్యాల జిల్లా, 2. వాంకుడేట్ రాకేష్, రేలకుంట, నల్లబెల్లి మండలం: వరంగల్ జిల్లాకు చెందిన వారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మడికొండ ఇన్స్పెక్టర్ డి ప్రతాప్, 1 రాజబాబు ఎస్.ఐ మడికొండ జి. దివ్య ఎస్సై మడికొండ, ఏ. ఏ. ఓ సల్మాన్ పాషా, హెచ్ సి రామచంద్ర హెచ్ సీ – రామ్ నాదం, హెచ్ సి, జంపయ్య ఎ ఎస్ ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ జయరాజ్, కానిస్టేబుళ్ళు పీ. రవి, పి.సి.నాగేశ్వర్, ఐటీ కోర్ కానిస్టేబుళ్ల నగేష్, ప్రవీణ్ లను ఏసిపీ అభినందించారు.

# జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్ లపై అవగాహన అవసరం

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ
- మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సమస్యలపై లోతైన అధ్యయనం జరుగుతోంది
- త్వరలో ఆరోగ్య కార్డులు



కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విది విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

టియుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..